జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
ఆదివారం, ఏప్రిల్ 12, 2026 పేజీలు:8

# పూలే ఆశయాలకు
# ఘన నివాళులు

### – పద్మావతి కాలనీలో కాంగ్రెస్ నేతల నివాళి కార్యక్రమం



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో):** మహబూబ్‌నగర్ నగరంలోని పద్మావతి కాలనీలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బెక్కరి మధుసూదన్ రెడ్డి తదితరులు కలిసి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు సమర్పించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమాలకు బీజం నాటిన సామాజిక విప్లవ యోధుడు, “సత్యశోధక సమాజ్” వ్యవస్థాపకుడు అయిన మహాత్మా జ్యోతిబా పూలే సేవలను కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి విశేషమని, “ఇల్లాలి చదువు-ఇంటికి వెలుగు” అనే భావనను సమాజంలో స్థిరపరిచిన మహనీయుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రాములు యాదవ్, కార్పొరేటర్లు ఉమర్ కొత్వాల్, తాహెర్, బెనహర్, చెర్ల శ్రీను, మాజీ కౌన్సిలర్ ప్రశాంత్, గంజి ఆంజనేయులు, పల్లె నర్సింహులు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సమాజ సంస్కరణకు మార్గదర్శకుడు
# జ్యోతిరావు పూలే

### – మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడికి ఎస్పీ నివాళి



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ దరావత్ జానకి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావుడని తెలిపారు. కుల వివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన నిరంతరం పోరాడి, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు.

### డ్రగ్స్‌కు నో... ఆరోగ్యకర
# సమాజానికి యెస్




### – మహబూబ్‌నగర్‌లో భారీ డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ

మహబూబ్‌నగర్, మే 11 (ప్రజా జ్యోతి బ్యూరో ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యచరణలో భాగంగా మహబూబ్‌నగర్ పట్టణంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. క్లాక్ టవర్ కూడలి నుండి తెలంగాణ చౌరస్తా వరకు ఈగల్ ఫోర్స్ మరియు డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ జానకి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును కాపాడుకోవాలంటే మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉండాలని సూచించారు. సమాజం మొత్తం కలిసి డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మెడికల్ షాప్ నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ ఔషధాల విక్రయం జరపాలని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన

# ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు సదుపాయం

**– ప్రజలకు మరింత సౌలభ్యం -- ఎస్పీ జానకి ప్రకటన**

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో) : ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసులు "ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు" విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. ఈ విధానం ద్వారా బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారా సమాచారం అందించిన వెంటనే పోలీసులు బాధితుల నివాసానికి లేదా వారికి అనుకూలమైన ప్రదేశానికి చేరుకుని ఫిర్యాదును స్వీకరిస్తారు. ఫిర్యాదు రాయలేని పరిస్థితుల్లో పోలీసులే బాధితుడి వాంగ్మూలాన్ని వారి భాషలో నమోదు చేసి, చదివి వినిపించి సంతకం తీసుకొని అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి ప్రతిని అందజేస్తారు. ప్రత్యేకంగా మహిళలు, పిల్లలు మరియు బలహీన వర్గాల వారికి ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. లైంగిక నేరాలు, హత్యాయత్నం, గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ, చోరీ వంటి ఆస్తి సంబంధిత నేరాలు, పోక్సో కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహ నిరోధక చట్టాలకు సంబంధించిన కేసుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

మహిళలు, పిల్లల కేసుల్లో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగా పంపిస్తారని, అవసరమైతే ప్రత్యేక అధికారి లేదా ఉపాధ్యాయుల సమక్షంలో వాంగ్మూలం నమోదు చేస్తారని తెలిపారు. సంఘటన స్థలాన్ని రక్షించడం, సాక్ష్యాలను సేకరించడం వంటి చర్యలు వెంటనే ప్రారంభిస్తారని వివరించారు. ఈ విధానం ద్వారా ఫిర్యాదు నమోదు ప్రక్రియ వేగవంతమవడంతో పాటు ఆలస్యం తగ్గి, బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ఇబ్బంది తగ్గుతుందని




తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

# మహనీయుడు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల అర్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు

**చిన్నంబావి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**

మహిళల సాధికారతకు, విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహనుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా చిన్నంబావి మండలం కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు మహనీయుడు పూలే చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలో రాజ్యాలు, యుద్ధాలు, పాలకుల విజయాలు మాత్రమే కాకుండా సమాజాన్ని మార్చిన మహానుభావుల ఆలోచనలు కూడా అత్యంత ముఖ్యమని అన్నారు. కోట్లాది అణగారిన వర్గాల జీవితాలను మారుస్తూ సమానత్వం కోసం పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే వంటి మహానుభావులు అరుదని పేర్కొన్నారు. 1827 ఏప్రిల్ 11న పూణేలో జన్మించిన పూలే చిన్ననాటి నుంచే కులవ్యవస్థలోని అసమానతలను అనుభవించి, వాటిని ప్రశ్నించే దిశగా ముందుకు సాగారని వివరించారు. సమాజంలో ఉన్న అన్యాయాలను ఎదుర్కొంటూ, మహిళా విద్యకు మార్గదర్శకుడిగా నిలిచి, సామాజిక విప్లవానికి నాంది పలికారన్నారు.ఉపాధ్యాయులు మధు, వాలంటీర్ శ్రీ విద్య




మాట్లాడుతూ పూలే గారి జీవితం, విద్యా సేవలు, సమానత్వం కోసం చేసిన కృషిని వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి, తల్లిదండ్రులు రాజేశ్వరి కూడా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతి మెడికల్ షాపులో ఫార్మసిస్ట్ తప్పనిసరి

**-నకిలీ మందులపై కట్టుదిట్టమైన చర్యలు**

**-హ్యాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్ విక్రయాలపై కఠిన నిఘా అవసరం**

నారాయణపేట ఏప్రిల్ 11

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో "ఔషధ నియంత్రణ మరియు నియంత్రణ వ్యవస్థ బలోపేత దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. జిల్లా డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో వీర సావర్కర్ చౌరస్తా నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సదస్సులో జిల్లాలోని డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు, ఫార్మసిస్టులు, ఔషధ నియంత్రణ అధికారులు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జయ చంద్ర మౌళి, డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, ఈగిల్ పోలీస్ ఇంచార్జి గోపి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ, సమాజ ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఔషధాల విక్రయంలో వ్యాపార దృక్పథం కంటే సామాజిక బాధ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సదస్సులో పలు కీలక అంశాలపై చర్చించారు. అలవాటు కలిగించే (హ్యాబిట్ ఫార్మింగ్) మందుల విక్రయాలపై కఠిన నియంత్రణ అవసరమని, వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా అటువంటి మందులను విక్రయించకూడదని స్పష్టం చేశారు. షెడ్యూల్ ఎ/ఎ1 మందుల విషయంలో ఖచ్చితమైన రికార్డులు నిర్వహించడం ద్వారా యాంటీబయాటిక్ రెసిస్టెన్స్‌ను నియంత్రించవచ్చని అధికారులు వివరించారు. నకిలీ మందుల నియంత్రణకు ప్రతి మందు ప్యాకెట్‌పై ఉన్న ఇూ= కోడ్‌ను తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించారు. అలాగే మందుల వల్ల కలిగే దుష్ప్రభావాల (ఉూణ=)పై ప్రజలకు అవగాహన కల్పించి, ఏవైనా అనుమానాస్పద లక్షణాలు గమనించిన వెంటనే డ్రగ్ కంట్రోల్ విభాగానికి సమాచారం అందించాలని కోరారు.

ప్రతి మెడికల్ షాపులో అర్హత కలిగిన ఫార్మసిస్ట్ ఉండటం తప్పనిసరి అని, లైసెన్స్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులు హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయ చంద్ర మౌళి మాట్లాడుతూ, నారాయణపేటను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దడంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు దయానంద, గూడూరు సత్యం, ప్రభాకర్ గౌడ్, రఘు తదితరులు, ఫార్మసీ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**డ్రగ్స్‌కు నో... ఆరోగ్యకర**

# సమాజానికి యెస్

సమాచారం ఉన్న వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ వ్యతిరేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ర్యాలీలో సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొనగా, మెడికల్ షాప్ నిర్వాహకులు, సిబ్బంది, ఫార్మా కాలేజ్ విద్యార్థులు భారీగా హాజరయ్యారు. కార్యక్రమం సందర్భంగా పాల్గొన్న అందరితో కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. "డ్రగ్స్‌కు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో కార్యక్రమం విజయవంతమైంది.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఈగల్ ఫోర్స్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి డీఎస్పీ బుచ్చయ్య, డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ దినేష్ కుమార్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఎస్ఐ సీనయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సమాజ సంస్కరణకు మార్గదర్శకుడు**

# జ్యోతిరావు పూలే

మహిళల సాధికారత కోసం ఆయన చేసిన కృషి విశేషమని, ఆ కాలంలో మహిళలకు విద్య అందుబాటులో లేకపోయినా, మహిళల విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని నమ్మిన పూలే తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించి చరిత్ర సృష్టించారని వివరించారు.

బాల్యవివాహాలు, స్త్రీలపై అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడుతూ మహిళలకు సమాన హక్కులు కల్పించాలని చేసిన కృషి నేటికీ ఆదర్శమని పేర్కొన్నారు. మహిళా విద్య, స్వాభిమానం, సమానత్వం అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ప్రజలకు సేవ చేయడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యతగా పేర్కొంటూ, పూలే ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, న్యాయం పరిరక్షణలో కట్టుబడి పనిచేయాలని పోలీసు సిబ్బందికి ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, ఆర్ఐ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ

**మొబైల్ నంబర్ అప్డేట్‌కు గడువు 20 వరకు**

వనపర్తి, ఏప్రిల్ 11:

రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఎరువుల సరఫరాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు యూరియా బుకింగ్ యాప్ ద్వారా పంపిణీ కొనసాగుతున్నట్లు శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. గత యాసంగి 2025 సీజన్‌లో జిల్లాలో 64,435 మంది రైతులు ఈ యాప్‌ను ఉపయోగించి మొత్తం 2,97,848 యూరియా బస్తాలను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

రాబోయే ఖరీఫ్ 2026 సీజన్‌లో కూడా ఇదే విధానం కొనసాగించనున్న నేపథ్యంలో, రైతులు తమ మొబైల్ నంబర్లను అప్డేట్ చేసుకోవాల్సిందిగా అధికారులు సూచించారు. మొబైల్ నంబర్ మార్పు అవసరమున్న రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ)ను సంప్రదించి వివరాలను సవరించుకోవచ్చని తెలిపారు.జిల్లాలోని అన్ని ఏడిఏలు, ఎంఏఓలు మరియు ఏఈఓలకు విస్తృత ప్రచారం నిర్వహించి, ఏప్రిల్ 20, 2026 లోపు రైతుల మొబైల్ నంబర్లు తప్పనిసరిగా అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎరువులు పొందాలంటే ప్రస్తుత మొబైల్ నంబర్ యాప్‌లో నమోదు అయి ఉండడం తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు. అందువల్ల రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని గడువు తేదీకి ముందే తమ మొబైల్ నంబర్‌ను అప్డేట్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు కోరారు

# మహనీయుడు జ్యోతిరావు పూలే

### విగ్రహానికి పూలమాల వేసిన బసు హనుమంతు నాయుడు



**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 11:**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో
జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగాస్థానికంగా మహనీయ సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసు హనుమంతు నాయుడు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.విద్య, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, ఆతుకూరి రెహమాన్,బీచుపల్లి, కౌన్సిలర్ దుబ్బన్న,గువ్వల గోపాల్, చిత్తరికిరణ్,నరసింహులు,మోహన్ యాదవ్,కమ్మరి రాము,గంజిపేట రాజు,రంజిత్,కురువ పల్లయ్య, వెంకటేష్,మద్దిలేటి,శ్రీరాములు,కంగారు తిమ్మప్ప,డ్యామ్ శ్రీను, అప్సర్,వీరేష్ గౌడ్,ముని మౌర్య,రాము,గోనుపాడు మాలిక్,వెంకటేష్, రాముడు,అంజి,కృష్ణ,రాజేష్,రవి,మహేష్, మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

**కొల్లాపూర్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి జయంతి వేడుకలను పూలేవారసులు,మహారాష్ట్ర రాష్ట్రం లోని సతార జిల్లాలో 1827వ సంవత్సరం ఏప్రిల్ 11వ తేది రోజు జ్యోతిరావు పూలే గారు వెనుకబడిన కులం బీసీ మాలి కులంలో జన్మించారు జ్యోతిరావు గారు పూలు అమ్మినందుకు జ్యోతిరావు పూలే అని అన్నారు జ్యోతిరావు పూలే ను జ్యోతిబా పూలే అని కూడా అంటారు. జ్యోతిరావు పూలే గారి తల్లి ఆయన చిన్నగా ఉన్నప్పుడే మరణించింది మరాఠీ ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించాడు ఆతరువాత విద్యను మానేసి తన తండ్రికి వ్యవసాయంలో సహాయం చేశాడు ఒక ఉపాధ్యాయుడు జ్యోతిరావు పూలే తెలివి తేటలను గమనించి విద్యను నేర్పించాలని తన తండ్రితో అన్నాడు తన తండ్రి జ్యోతిరావు పూలే గారిని విద్యను కొనసాగించి విద్యావంతునిగా చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే గారు సామాజిక కార్యకర్తగా, సంఘ సంస్కర్తగా, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు, బాల్యవివాహాలను నిర్మూలించారు, సతీసహగమనం నిర్మూలించి, వితంతువులకు పునర్ వివాహం చేసుకునే విధంగా చేశారు. బడుగు, బలహీన, అణగారిన ప్రజలకు విద్యను నేర్పించాలని నిరంతరం కృషి చేశారు జ్యోతిరావు పూలే గారికి 13 సంవత్సరాలు వయసు ఉన్నప్పుడు 9 సంవత్సరాలు వయసు ఉన్న సావిత్రీబాయి తో బాల్యవివాహం జరిగింది కావున నిరక్షరాస్యురాలు అయిన సావిత్రీబాయి పూలే గారికి అక్షరాలు నేర్పించి విద్యావంతురాలుగా తీర్చిదిద్దారు. ప్రత్యేకంగా అణగారిన, దళిత మహిళలకు విద్యను నేర్పించాలని పట్టుదలతో, ఆకాంక్షతో 1848వ సంవత్సరంలో మహారాష్ట్ర రాష్ట్రం లోని పూణే పట్టణంలో మొట్టమొదటి తొలి



మహిళా పాఠశాలను ప్రారంభించారు తన సతీమణి సావిత్రీబాయి పూలే గారిని యావత్ భారతదేశం లోనే మొట్టమొదటి తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన ఘనత మహాత్మా జ్యోతిరావు పూలే గారిది బడుగు, బలహీన, అణగారిన మహిళల కోసం యావత్ బలహీన ప్రజల కోసం ఎన్నో పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యావంతులుగా తీర్చిదిద్దిన గొప్ప మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే గారు. మహాత్మా జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి సందర్భంగా శనివారం రోజు స్మరించుకుంటూ ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను.
కార్యక్రమంలో. ఎంఆర్పిఎస్ జాతీయ నాయకుడు మందా నరసింహ మాదిగ. నాగర్ కర్నూల్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు బోరెల్లి సంగేశీ మాదిగ. బి.ఎస్.పి. నాయకులు జిల్లా. తాలూకా. మండల. నాయకులు. ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 19వ జయంతి వేడుకలు

**కొల్లాపూర్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ పట్టణంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి వేడుకల్లో భాగంగా స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం మరియు వైస్ చైర్మన్ షేక్ రహీం భాషా మరియు.
10వ. వార్డు కౌన్సిలర్ బోరెల్లిమహేష్ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి వారి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి కష్టపడి కృషి చేసిన మహోన్నత వ్యక్తి మన మహాత్మ జ్యోతిరావు పూలే గారని వారు స్త్రీల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన వ్యక్తి అంతటి గొప్ప వ్యక్తి యొక్క జన్మదిన వేడుకలు మనం అందరం ఈరోజు ఇంత గొప్పగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని వారి ఆశయ సాధన కోసం మరి మనమందరం కృషి చేయాలని ఆ దిశగా మన ఆలోచన విధానం కూడా కోరారు.

కార్యక్రమంలో టీపీసీసీ జిల్లా ఉప అధ్యక్షుడు రంగినేని జగదీశ్వర్ , 8వ.వార్డు కౌన్సిలర్ అన్వర్ పాషా ,4వ.వార్డు కౌన్సిలర్ ఖాదర్ పాషా 11వ.వార్డు కౌన్సిలర్ గుండ్రతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్, 19వ.వార్డు లహరి వేణుగోపాల్ గౌడ్, 16వ.వార్డ్ కౌన్సిలర్ పెబ్బేటి శేఖర్ గంగపుత్ర. 17వ. కర్నె శివ ,కుడికిళ్ల సర్పంచు జూపల్లి రఘుపతి రావ్, బోయలపల్లి సర్పంచు కృష్ణ నాయుడు చైతన్య సమితి అధ్యక్షుడు మద్దెల రామదాసు,మాజీ జడ్పిటిసి హనుమంతు నాయక్ , యన్మన్ బెట్ల మాజీ సర్పంచ్ మేకల నాగరాజు,రామాపురం మాజీ సర్పంచ్ బచ్చలకుర బాలరాజు, కాంగ్రెస్ నాయకులు గుండ్రతి కిరణ్ తేజ గౌడ్, రమేష్ ముదిరాజ్, రెడ్డి సత్యం , కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## చలివేంద్ర కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి:సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి





**మల్దకల్ ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):**
మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామం లోని ప్రధాన రహదారిపై గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి గ్రామ పంచాయతి అధ్వర్యంలో చలివేంద్రం,రాగి జావా కేంద్రం ఏర్పాటు చేసి శనివారం సర్పంచ్ చేతులమీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ,గద్వాల అయిజ ప్రధాన రహదారి వెంట నిత్యం ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా చలివేంద్రం,రాగి జావా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,గ్రామస్థులు,సుదూర ప్రాంతాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు,ప్రజలు ఉన్నారు.

## గులాంగిరి పై గర్జించిన విప్లవ స్వరం మహాత్మా పూలే

### –ఘనంగా పూలే జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ :11 శనివారం (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సి.పి.ఐ పార్టీ కార్యాలయంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ,జయంతిని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి వంకేశ్వరం శ్రీను అధ్యక్షత
ఘనంగా వహించారు.ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి,అఖిల భారత యువజన సమైక్య జిల్లా అధ్యక్షుడు దేశమోని అంజి మాట్లాడుతూ చరిత్రలో కొందరు మహానుభావులు వ్యవస్థలను సవాలు చేసేందుకు అణగారిన ప్రజల తలరాతలు మార్చడానికి పుడతారని జ్యోతిరావు పూలే
కూడా అలాంటి కోవకే చెందుతారని బానిసత్వం
పై గర్జించిన జ్యోతిరావు పూలే పూలు అమ్ముకునే కుటుంబంలో జన్మించి పేదరికాన్ని,కుల వివక్షతలు ఎదుర్కొంటూ విద్యను అభ్యసించాడని ఆనాడు తీవ్రంగా ఉన్నటువంటి మనువాద చర్యలను వ్యతిరేకిస్తూ కోట్లాదిమంది జీవితాల వేదనను గ్రహించి సావిత్రిబాయి పూలేతో కలిసి పూణేలో శూద్రులు,మహిళల కోసం మొదటి పాఠశాలను స్థాపించి దేశంలో మొదటిసారిగా అణగారిన వర్గాలకు,స్త్రీలకు విద్యను ప్రసాదించిన గొప్ప సామాజిక విప్లవకారుడని అన్నారు.సత్యశోధక సమాజం నెలకొల్పి పురోహిత, మధ్యవర్తిత్వం లేని వివాహాలు సామూహిక కుల భోజనాలు ప్రవేశపెట్టిన మానవతమూర్తిఅని అన్నారు.పూలే ఆశయాలను ప్రజల ముందుకు తీసుకుపోయి ప్రజలలో చైతన్యం కలిగించి అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే మన ముందున్న లక్ష్యమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు బాలపిరు,మధుగౌడ్,
రామస్వామి,వెంకటస్వామి పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగస్తుల సంఘంలో జ్యోతిబాపూలే

## కస్తూర్బా గాంధీ జన్మదిన వేడుకలు

నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)

కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి కోట్లాదిమంది హక్కులను కాపాడి మహాత్మా అని గర్వంగా పిలుచు కున్న వ్యక్తి మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని నాగర్ కర్నూల్ జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘ రాధా క్రిష్ణ భవన్ లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించినారు.ఈ కార్యక్రమంలో వక్తలు ప్రసంగిస్తూ పూలే 1827 ఏప్రిల్ 11న,మహారాష్ట్రలోని సాతారా జిల్లాలో జన్మించారనిభారతదేశంలో గౌతమ బుద్ధుడి తరువాత సాంస్కృతిక,సామాజిక సమానత్వ విప్లవానికి నాంది పలికిన తొలి దార్శనికుడని చదువులేకపోతే జ్ఞానం ఉండదు,జ్ఞానం లేకపోతే నైతిక విలువలు ఉండవు కాబట్టి అజ్ఞానులను జ్ఞానవంతులను చేయాలనే ఆలోచనతో సత్యశోధక్ సమాజాన్ని స్థాపించిన మహోన్నత వ్యక్తి అనిన్నిమ్న జాతులలో విద్య లేనందున ఐకమత్యం లేకుండా పోయిందని,ఐకమత్యం లేనందున శక్తి లేకుండా పోయిందని,శక్తి లేనందు నిమ్నజాతులుఅణచివేతకు గురయ్యారని ఈ అనర్థాలకు విద్యే కారణమని ప్రజలకు తెలియజెప్పి అన్ని కులాల వారు చదువుకునేలా వందలాది పాఠశాలలు నెలకొల్పి స్త్రీ విద్య కోసం భార్య సావిత్రి భాయ్ పూలేను పాఠశాలకు పంపి చదివించి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది సమాజానికి ఎంతో సేవ చేసిన మహా వ్యక్తి అని కొనియాడారు.పూలే దంపతులు ఉద్యమాలు చేపట్టి స్త్రీ పురుష లింగ వివక్ష,కుల బానిసత్వాల పై అలుపెరుగని పోరాటాలు చేస్తూ సామాజిక రుగ్మతల్ని నిర్మూలించడానికి గులాంగిరి,పూణే సత్య శోధక సమాజ నివేదిక,తృతీయ రత్న, చత్రపతి శివాజీ వంటి రచనలు చేసి మానవ ప్రస్థానంలో సత్యం,సమానత్వం అనేవి రెండు ప్రాథమిక సూత్రలని,అణగారిన ప్రజలు అభివృద్ధి చెందడానికి ఇవే ప్రాతిపదికలని భావించి దానికి




అనుగుణంగా పనిచేసారని అన్నారు.వారు 1890 నవంబర్ 28న,కన్నుమూసారని వారి సేవలు చిరస్మరణీయమని తెలిపినారు.ఇదే రోజు ఏప్రిల్ 11న,జాతిపిత మహాత్మా గాంధీ సతీమణి స్వతంత్ర సమరయోధురాలు కాస్తూర్బా గాంధీ జన్మదినం అయినందున కస్తూర్బా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు.కస్తూర్బా గాంధీ 11 ఏప్రిల్ 1969 లో పోర్బందర్ లో జన్మించారని,భర్త మహాత్మా గాంధీ నేతృత్వంలో అనేక స్వాతంత్ర్యోద్యమాలలో పాలుపంచుకున్నారని దక్షిణాఫ్రికా ప్రవాస భారతీయుల జీవన పోరాటంలోనూ,భారత స్వాతంత్ర్యోద్యమంలోనూ మహాత్మా గాంధీతో పాటు ఉద్యమాల్లో పాల్గొని నిర్బంధాలను ఎదుర్కొని స్త్రీమూర్తులకు ఆదర్శమయ్యారని తెలిపినారు.కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్,కోశాధికారి వెంకట శెట్టి,మండల శాఖ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,ప్రభాకర్,సంజీవ గౌడ్, శ్రీనివాసులు,పాండురంగయ్య,బాలస్వామిరావు,పాపి రెడ్డి,యశోద,వెంకటరమణ,లక్ష్మీనారాయణ,వెంకట్ రెడ్డి,విశ్రాంత ఉద్యోగస్తులు పాల్గొన్నారు

# చిన్నంబావి ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో తిరగని ఫ్యాన్లు...

**చిన్నంబావిలో ప్రయాణికుల నానా ఇబ్బందులు**

**40 ఎండల్లో ఆర్టీసీ స్టాండ్‌లో ఉక్కపోత లేక అల్లాడుతున్న ప్రయాణికులు**



**చిన్నంబావి ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ప్లాట్ ఫామ్ లో దగ్గర ప్రయాణికులు రద్దీగా ఉన్నప్పటికీ ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో ఫ్యాన్లు తిరగకుండా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం పట్టించుకునే నాథుడే కరువయ్యారు. చిన్నంబావి బస్సు సెంటర్ ఉన్న ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని చిన్నంబావి ఆర్టీసీ ప్రాంగాణంలో ప్రయాణికులు ఆర్టీసీ అధికారులపై మండిపడుతున్నారు. దయచేసి ఆర్టీసీ డీఎం స్పందించాలని స్పందించి ఫ్యాన్లను తిరిగే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు ప్రయాణికులు కోరారు

# చిరుతపులిని బంధించేందుకు బోన్లు ఏర్పాటు చేయాలి

**మల్లకల్ ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):**

మల్దకల్ మండలంలోని నేతివానిపల్లి గ్రామంలో గత 3 నెలల క్రితం గ్రామ శివారులోని దాదాపు 10 మూగ జీవాలు చిరుతపులి దాడిలో మృతి చెందాయని దీంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళన చెందుతున్నారని,వెంటనే గ్రామస్తులకు రక్షణ కల్పించాలని నడిగడ్డ తెలంగాణ జాగృతి నాయకులు తిమ్మప్ప, తిమ్మప్ప నాయక్ ఫారెస్ట్ రేంజ్ అధికారి పర్వేజ్ అహ్మద్ కు వినతిపత్రం అందజేశారు. ఏప్రిల్ 9న నేతివానిపల్లి గ్రామంలో అటవీశాఖ అధికారులు చిరుత పులి సంచరిస్తున్న ప్రదేశంలో సీసీ కెమెరాలు అమర్చగా లేగ దూడపై దాడి చేస్తున్న దృశ్యాలు సీసీ ఫుటేజీలో రికార్డు అయ్యాయని,మళ్ళీ ఏప్రిల్ 10 న,రాత్రి 10గంటల సమయంలో గొర్రెల మందపై చిరుతపులి దాడి చేసిందని దీంతో ఒక గొర్రె చిరుత దాడిలో మృతి చెందిందని, దీంతో చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారని తెలిపారు.

అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి చిరుతపులిని బోనులో బంధించి,ఆయా గ్రామ ప్రజలకు రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.చిరుత దాడిలో మృతి చెందిన జీవాలకు ప్రభుత్వం పరంగా నష్ట పరిహారాన్ని రైతులకు అందించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా అటవీశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఉక్కు మహిళ సర్పంచ్ లింగమ్మ

## అమరగిరి సర్పంచ్ లింగమ్మ ను సన్మానించిన రిటైర్డ్ డిజిపి డాక్టర్ పుట్టపాక రవీందర్ నాథ్

**కొల్లాపూర్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**

అమరగిరి సర్పంచ్ లింగమ్మ ను సన్మానించిన రిటైర్డ్ డిజిపి డాక్టర్ పుట్టపాగ రవీంద్రనాథ్‌వెట్టి నుండి సంకల్ప దీక్షతో గ్రామ సర్పంచిగా ఎదిగిన వైనం. గ్రామ మహిళా సంఘాలకు అధ్యక్షురాలుగా పనిచేసి అందరితో సఖ్యతగా పనిచేసి, అందరి మన్ననలు పొందిన ఆదర్శ మహిళ ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ సంస్థ ద్వారా మహిళా దినోత్సవ సందర్భంగా ఢిల్లీలో ప్రతిభా పురస్కారం పొందిన చెంచు ఉక్కు మహిళ లింగమ్మ. కీర్తిశేషులు పుట్టపాగ మహేంద్ర నాథ్ గారి ఆశయాలను పాటిస్తూ ప్రశ్నించే తత్వాన్ని, సేవా నిరతిని అలవర్చుకున్న నేటి మహిళ లింగమ్మ,అమరగిరి కొండల్లో చాపలు పట్టు వృత్తితో జీవనం సాగిస్తున్న చెంచు కులానికి సంబంధించిన లింగమ్మ సర్పంచిగా గెలిచిన తర్వాత ఆమె ఆశయాలు పోరాటపటిమ వాక్ శుద్ధి ఆమెలోని నిజాయితీ పత్రికల ద్వారా తెలుసుకొని నేడు మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా ఐక్యత సమాజ సంస్థ చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ పుట్టపాగ రవీంద్రనాథ్ ఐపీఎస్ రిటైర్డ్ డిజిపి. అమరగిరిలో ఆమె స్వగృహంలో జ్యోతి భా పూలే 199వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తర్వాత అమరగిరి సర్పంచ్ లింగమ్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీర్తిశేషులు పుట్టపాగ మహేంద్ర నాథ్ ఆశయాలైన మద్యపానం నిషేధం వెట్టి చాకిరీ విముక్తి, అంటరానితనం నిర్మూలన పేద విద్యార్థులకు ఉచిత భోజనము విద్యను వైద్యం అందించుట భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ, సమగ్ర వ్యవసాయ విధానం, అధికార వికేంద్రీకరణ గిరిజన ప్రాంత సమగ్ర అభివృద్ధికై కృషి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయుట గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి లక్ష్యాలుగా ఐక్యత సమాజ సంస్థ పని చేస్తుందని, ఇది ఒక స్వచ్ఛంద సంస్థ అని గ్రామస్తుల మధ్య ప్రకటించారు. అలాగే సమాజంలో ఎవరు నీతి,నిజాయితీతో పనిచేస్తారో వారితో ఐక్యత సమాజ



సంస్థ కలిసి పనిచేస్తుందని ప్రకటించారు. ఈ నేపధ్యంలో అమరగిరి సర్పంచ్ లింగమ్మ గారి కృషి పట్టుదల ఇతర మహిళలకు ఆదర్శమని అన్నారు. గ్రామ ఉపసర్పంచ్ మిద్దె రాఘవ యాదవ్ 6వార్డు మెంబర్ భరత్ యాదవ్ ను గ్రామాభివృద్ధికి యువత ప్రాధాన్యాన్ని వివరించి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా లింగమ్మ గారితో సంభాషిస్తూ ఆమె వెట్టి చేసిన విధానం నాటి పరిస్థితులు వారి జీవన స్థితిగతులు ఆమెతో డాక్టర్ రవీంద్రనాథ్ అడిగి తెలుసుకున్నారు. కుగ్రామ మైన అమరగిరి సర్పంచ్ లింగమ్మ కృతజ్ఞతా భావంతో ఇంత వ్యయ ప్రయాసలకు ఓర్చి ఇంటికి వచ్చి సన్మానించడం తో ఐక్యత సమాజ సంస్థ చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ పుట్టపాగ రవీంద్రనాథ్ ఐపీఎస్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.అక్కడి యువకుడు గ్రామ 6వ వార్డు నెంబర్ భరత్ యాదవ్ గ్రామంలో హాస్టల్ వసతి లేక చిన్నతనంలోనే విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వారం రోజులుగా చేపల వేటకు వెళ్ళు సమయాన పిల్లలకు భోజన వసతి కరువు అవుతుందని, విద్యార్థులను ఇక్కడ ఒంటరిగా ఉంచలేక వారి వెంట తీసుకు వెళ్తున్నందున విద్యకు దూరమవుతున్నారని గ్రామంలో భోజన వసతి విద్యతోపాటు భద్రత తో ఒక సంక్షేమ హాస్టల్ ఉంటే బాగుంటుందని అందరికీ చదువు అందుతుందని ముఖ్య సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పెద్దలు యువకులు పాల్గొన్నారు. సన్మానం తర్వాత జొన్నల బొగుడ గ్రామంలోని మహేంద్రగిరి క్షేత్రంలో శివయ్యను కుటుంబ సభ్యులతో అమరగిరి సర్పంచ్ లింగమ్మ దర్శించుకుని పూజా కైంకర్యములు నిర్వహించి,కీర్తిశేషులు మహేంద్ర నాథ్ దంపతుల సమాధి వద్ద ఘనంగా నివాళులర్పించి, కార్యక్రమంలో. ఐక్యత సమాజ సంస్థ కార్యదర్శి భగవేణి నరసింహులు సంకటి బాలరాజు కోశాధికారి. సంయుక్త కార్యదర్శి సంకటి రవీందర్, ఐక్యత సమాజ సంస్థ కర్ణాటక విభాగం ఇంచార్జ్ లంకెప్ప, ఉపాధ్యక్షుడు పోలే రవికుమార్, సంస్థ సభ్యులు సామాజిక కార్యకర్త ఉదయ్ కుమార్,



# మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలు

గండీడ్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):

గండిడ్ మండల పరిధిలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం మరియు మండల పెద్దలు మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే దంపతులు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అపార సేవలు అందించారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో భగవంతు రెడ్డి, కేశవులు, బిజెపి నాయకులు రాములు, లక్ష్మీనారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, శంకర్ నాయక్, ఆంజనేయ, బి. నర్సప్ప, భీమయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే వెంకటయ్య, ఆంజనేయులు, వెంకటేష్, మల్లయ్య, రవీందర్, శ్రీనివాస్, శేఖర్, భాస్కర్ రెడ్డి, ఆనంద్, తిరుమలయ్య, ఎంఈఓ జనార్దన్, వెంకటేష్ సాయి తదితరులు హాజరయ్యారు.



# మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

**ఎస్ఎండి ఫయజ్ సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి**

**కొల్లాపూర్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**

మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా సి.పి.ఐ.నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఫయాజ్ కొల్లాపూర్ పట్టణం లోని పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించరు.ఈ సందర్భంగా.వారు.మాట్లాడుతూ. మహారాష్ట్ర లోని సత్తార్ జిల్లాలో 1827 వ సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీన జ్యోతిరావు పూలే జన్మించడం జరిగింది జ్యోతిరావు పూలే సామాజిక కార్యకర్తగా సంఘసంస్కర్తగా కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు బాల్యవివాహాలను నిర్మూలించారు, సతీసహగమనం నిర్మూలించి వితంతువులకు పునర్వివాహం చేసుకునే విధంగా చేశారు బడుగు బలహీన వర్గాల అణగారిన ప్రజలకు విద్య నేర్పించాలని నిరంతరం కృషి చేశారు జ్యోతిరావు పూలే కి వర్దల సంవత్సరాల వయసు ఉన్నప్పుడు 9 సంవత్సరాల వేస్తున్న సావిత్రిబాయి తో బాల్య వివాహం జరిగింది. కావున నిరక్షరాసురాలు అయినా సావిత్రిబాయి పూలే గారికి అక్షరాలు నేర్పించి విద్యావంతురాలుగా తీర్చిదిద్దాడు

ప్రత్యేకంగా అటగారిన దళిత మహిళలకు విద్యను నేర్పించాలని పట్టుదలతో ఆకాంక్షతో మహారాష్ట్ర లోని పూణే పట్టణంలో మొట్టమొదటి మహిళా పాఠశాలను ప్రారంభించారు, తన సతీమణి సావిత్రిబాయి పూలే ని యావత్



భారతదేశంలో ని మొట్టమొదటి తొలి మహిళ ఉపాధ్యాయ రాలుగా తీర్చి దిగ్గిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలే. బడుగు బలహీన అన్నగారిన మహిళల కోసం బలహీన ప్రజల కోసం ఎన్నో పాఠశాలను ఏర్పాటు చేసి, విద్యావంతులుగా తీర్చిదిద్దిన గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని వారు పేర్కొనడం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తప్పెట కిరణ్ కుమార్ కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎం డి యూసుఫ్ సహాయ కార్యదర్శి రమణ, శివ మరియు శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లా జాజపురం గ్రామము నందు కొత్త గా ఎఫ్ బి యు ఏర్పాటు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా నందు నారాయణపేట దామరగిద్ద ఉటూకూరు మండలల కు సంబంధించిన రైతులు సంబంధం ఉన్న రైతులు వివిధ వ్యవసాయ పంటలు ఉద్యాన పంటలు పండించే రైతులు సమావేశమై పండించిన పంటలు మార్కెటింగ్ సౌకర్యం కొరకు సేంద్రియ వ్యవసాయం పండించిన పంటలు మరియు విత్తనాలు ఎరువులు లభ్యత కొరకు రైతులంతా సంఘటితంగా మార్కెటింగ్ సౌకర్యం మనమే చేసుకొని పంటలు ఉత్పత్తిని లాభసాడిగా చేసుకోవడానికి సేంద్రియ వ్యవసాయం చేసుకోవడానికి ఒక ఎఫ్ బి ఓసంఘం ప్రభుత్వ నిబంధనలు పాటించుకుని సంఘం ఏర్పాటు చేసుకోవాలని అందరం సమావేశమై ప్రభుత్వ అధికారులు మండల వ్యవసాయ అధికారి దివాకర్ గారు ఉద్యాన శాఖ అధికారి జనార్ధన్ గారు సంగం ఏర్పాటు చేసుకున్నట్లు అయితే ప్రభుత్వ రైతులు పొంది ఉత్పత్తి చేసిన పంటలను తామే సంఘం వారు తామేవక సంఘం వారు అమ్ముకుని అవకాశం ఉంటుంది ఆర్థికంగా లాభాలు పొందే అవకాశం ఉంది ప్రభుత్వ రాయతిలు కూడా పొందే అవకాశం ఉంటుంది సంఘం ద్వారా రైతులందరూ సమీకరణ ఒకే పంట విత్తనాలు గాని ఎరువులు గాని తీసుకురావడానికి సౌలభం జరుగుతుంది కాబట్టి ప్రతి సభ్యుడు నెలసరి సంఘానికి 200 రూపాయలు పొదుపు జమ చేసుకున్నట్లయితే సభ్యులందరూ అవకాశమున్నట్లు పొదుపు ద్వారా ఆర్థిక బలోపేతం అవుతుంది రైతాంగ సమస్యల నెల చర్చించుకుని అవసరమున్న యంత్ర పరికరాలు విత్తనాలు ఎరువులు ఎప్పటికప్పుడు మన దగ్గరనే లభించే అవకాశం ఉన్నందున అదేకాక ప్రభుత్వ అధికారులతో శాస్త్రో వేతల ద్వారా చాలా సూచనలు తీసుకొని అధిక దిగుబడి కి అవకాశం చాలా ఉంటది వ్యవసాయాన్ని కూడా ఆర్థికంగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు వాడుకోవడానికి టజూశీ సహకారం రైతులకు లభ్యమవుతుంది ప్రభుత్వ మంత్రి పరికరాలు ద్వారా రైతులు లభించే అవకాశం ఉంది పంట పండిన పంటలు ఆర్థికంగా లబ్బి చేకూరి అవకాశం ఉంటుంది అని అధికారులు సూచనపరంగా చెప్పడం జరిగింది ఇందులో



భాగంగా భారతీయ కిసాన్ సంగం రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి. జాజ పురం లక్ష్మీకాంత్ కాత్రే రాము శాసనపల్లి ఘన్ప శ్రీనివాస్ గోవిందు బికేస్ నగర అధ్యక్షులు ఆకుల వెంకటప్ప ఉపాధ్యక్షులు తంగు విశ్వనాథరెడ్డి బాపనపల్లి రాము ప్రభు మీ స్కిన్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కాంత్ పీకే ఆంజనేయులు జత్రం రాజు పెద్ద జత్రం సుదర్శన్ కథలపా పగిమర్రి నరసింహారెడ్డి రెడ్డి ఓబులాపురం మైపాల్ రెడ్డి లక్ష్మణ్ నాయక్ పెరపల మున్కన్పల్లి మల్లికార్జున్ మున్కంపల్లి బాలప్ప తిరుపతి గౌడ్ పగిడిమర్రి బీరప్ప సింగారం కాత్రే నరసింహులు ఇతర 40 మంది సభ్యులు నారాయణపేట సత్యనారాయణ స్వామి కమన్ రైతు కార్యాలయం నందు పాల్గొని రైతు సంఘం నాయకునిగా జాజపురం మన్నే లక్ష్మీకాంతం అధ్యక్షునిగా వ్యవసాధికారి దివాకర్ సార్ ఉద్యాన అధికారి జనార్ధన్ సార్ రైతు నాయకుడు వెంకోబాగారి సమక్షంలో అధికారుల ముందు ఎన్నుకోవడం జరిగింది కార్యదర్శిగా శాసనపల్లి గణప శ్రీనివాస్ గారిని ఎన్నుకోవడం జరిగింది కోశాధికారుగా నారాయణపేట ఆకుల వెంకటప్పను అందరి సమక్షంలో ఏకగ్రీవంగా నమోదు చేసినారు త్వరలో మళ్లీ సమావేశమై సంఘం యొక్క పేరు ప్రకటిస్తారని తెలపడం జరిగినది

## జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిస్తాం

## -- సిపిఎం నాయకులు

అచ్చంపేట ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి)

అచ్చంపేట పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి నీ ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిబాపూలే చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు ఎస్ మల్లేష్ అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధశీ సైదులు పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎస్ మల్లేష్ మాట్లాడుతూ... అధిపతి వర్గాల దురాగతాలను నిరోధించటానికి శ్రామిక వర్గ ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ సంస్థను స్థాపించారని నిన్న వర్గాల ప్రజలను కుల దోపిడీ నుంచి విముక్తి చేయడంతో పాటు రైతులు కూలీలను హక్కుల కోసం సంఘటిత పరిచేందుకు ఈ సంస్థ ద్వారా పూలే విశేషంగా కృషి చేశాడని అన్నారు. విద్యా జ్ఞానాలను అందుకోవడం ద్వారానే సూద్ర, అతిశూద్రులు తమ హక్కులను నిలబెట్టుకోగలరని గుర్తించి వారిలో విద్య వ్యాప్తి కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేశారని దళిత వర్గాల స్త్రీలకు సైతం విద్య అందాలనే ఉద్దేశంతో వారికోసం ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి దళిత స్త్రీలకు చదువు నేర్పడానికి అగ్రవర్ణాల స్త్రీలు ముందుకు రాని పరిస్థితిలో తన భార్య సాయత్రిబాయ్ కి తాను చదువు నేర్పిఉపాధ్యాయునిగా తీర్చిదిద్ది ఆమె చేత దళిత స్త్రీలకు చదువు చెప్పించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్ పర్వతాలు సిఐటియు నాయకులు పర్వతాలు గోపాల్ రాజు రవి మనోజ్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు



## శాంతినగర్‌లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు



**వడ్డేపల్లి ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):**

శనివారం శాంతినగర్ సెంటర్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ,జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని కెవిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి కెవిపిఎస్ మండల కార్యదర్శి ఎ.సంజీవరాజు అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు ఎ.పరంజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జోగులాంబ జిల్లా అధ్యక్షుడు ఎ.పరంజ్యోతి మాట్లాడుతూ,మహాత్మ జ్యోతిరావు పూలే బాల్యదశ,ఆయన జీవిత ఆశయం,మనువాదానికి వ్యతిరేకంగా చేసిన పోరాటం గురించి వివరించారు. సమాజంలో ఉన్న అసమానతల నిర్మూలనకు,స్త్రీల విద్యాభివృద్ధికి,దేవాలయ ప్రవేశ హక్కుల కోసం ఆయన చేసిన కృషిని గుర్తుచేశారు.వడ్డేపల్లి మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ రాజు మాట్లాడుతూ,అంటరానితనాన్ని ఖండిస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త,నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిఐటి సంఘం అధ్యక్షుడు హమాలి భీమన్న,కెవిపిఎస్ నాయకులు శేఖర్,మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు పరుశరాముడు,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎం.బుచ్చన్న,భాస్కర్ మల్దకల్లు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.

# పూలే కు చేయూత స్వచ్ఛంద సంస్థ ఘన నివాళి

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**

మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా శనివారం నారాయణపేట లో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహి ళోద్ధరణకు కృషి చేసాడ న్నారు. 1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచ రులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశా డనీ తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు అని అతను అతని భార్య సావి త్రిబాయిఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గద ర్శకులు అయ్యారని అన్నారు. ఫులే మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్య ను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడన్నారు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను1848లో పూణేలో ప్రారంభించాడనీ తెలిపారు.అంతేకాకుండా వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడనీ తెలిపారు.భారతదేశ బాలి కల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొదటి జంట వాటిదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఈశ్వరమ్మ,కౌన్సిలర్ల అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు మహేష్, కౌన్సిలర్ భారత్ , కౌన్సిలర్ బండి రాజేశ్వరి,కాంగ్రెస్ నాయకులు మనోహర్ గౌడ్ ,బండి శివరామ్ రెడ్డి, చేయూత స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి టి మాధవ్, చేయుట స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షుడు ప్రవీణ్ , చేయూత స్వచ్ఛంద సంస్థ సభ్యులు రమేష్, సోఫీ , అంబేద్కర్ జాతర జిల్లా నాయకులు చంటి,అనిత,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతి బా పూలే అడుగు జాడల్లో నడవాలి

## పేట కలెక్టరేట్ లో ఘనంగా మహాత్మా జ్యోతి బా పూలే జయంతి వేడుకలు.

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**

మహాత్మా జ్యోతి బా పూలే అడుగు జాడల్లో మనమంతా నడవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతి బా పూలె జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పూలే సామాజిక సంస్కర్తగా, సమానత్వానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు.

బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సంస్కర్తల్లో పూలే ఒకరని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి, సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి సి వెల్ఫేర్ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, బీసీ వెల్ఫేర్ కార్యాలయ ఉద్యోగులు ముస్తఫా, శివ, పూజారి, వసతి గృహాల వార్డెన్లు రేణుక, మంజుల,





నిర్మలా, రాజేశ్వరి, యాదయ్య, రజక సంఘం నాయకులు మడివాల్ కృష్ణా,వివిధ కుల సంఘాల నాయకులు, బీసీ వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మీ అనుచరులకు బుద్ధి నేర్పండి మంత్రివర్యా !

**మరోసారి అరుణమ్మ కార్యక్రమాలను అడ్డుకుంటే ఖబడ్దార్!!**
**మీ రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ న్యాయవాది**

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి)**



నిన్నటి రోజున మక్తల్ నియోజకవర్గం పరిధిలోని నర్వ అమర్ చింత తదితర గ్రామాలలో కేంద్ర ప్రభుత్వానితులతో ప్రారంభం పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకోవడం విచారకరం .

దానికి కారణము అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం అని మంత్రి గారి అనుచరులు కాంగ్రెస్ నాయకులు అనడం శోచనీయం.

నిజంగా ప్రోటోకాల్ నియమము గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం గురువింద గింజ సామెత గుర్తుకొస్తున్నట్టు ఉంది. మరి ఇంతకుముందు ప పాలమూరు పార్లమెంటు పరిధిలో మరి ముఖ్యంగా నారాయణపేట జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాలలో అరుణమ్మ గారిని ఎంపీగా ఆహ్వానించకుండా కార్యక్రమం నిర్వహించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని దానికి మొదలుపెట్టిందే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు శాసనసభ్యులు మంత్రివర్యులు మాత్రమే కారణభూతులని. లాంటి వారికి వారసులుగా పిలువని పేరంటానికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాన్ని మరియు ప్రజాహిత కార్యక్రమాలను అడ్డుకోవడం కాంగ్రెస్ కార్యకర్తలకే దక్కిందని మరొకసారి ఇదేవిధంగా ఇలాంటి ఆటంకాలు కొనసాగిస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని కాంగ్రెస్ నాయకులారా ఖబర్దార్.

## పూలే 199వ జయంతి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)

మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా గుండుమాల్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలిలో ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించి పూలే గారికి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమానికి హనుమాన్‌పల్లి చిన్నికృష్ణ (మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షులు) హాజరై పాటలతో పూలే గారికి నివాళులు అర్పించి సమాజానికి గొప్ప సందేశాన్ని అందించారు. బలభద్రయపల్లి నుంచి గౌరగాళ్ల కృష్ణ మౌర్య (మహబూబ్‌నగర్ జిల్లా పూలే–అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు, తెలంగాణ ప్రజా ఉద్యమ నాయకులు) పాల్గొని పూలే ఆలోచనలు, మార్గదర్శకాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డ్ మెంబర్ సోలాపురం రమేష్ బాబు, లంగరి గణేష్, అంజి బాబు, నల్లగాళ్ళ పాపప్ప, బట్టగాళ్ళ పెంటప్ప, వేపూర్ దస్తయ్య, కోళ్ల గోపాల్, జోగమొల్ల కృష్ణ, టోట్ల వెంకట్ రాములు, జె. రాములు, పిరంగి దస్తయ్య, టోట్ల వెంకటయ్య, ఎడ్ల మాణిక్యం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

## రాయికోడు నర్వ గ్రామాలలో గ్రామస్తుల ఆధ్వర్యంలో

**నర్వ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం, నర్వలోని బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అద్యక్షులు మల్లన్ కోటి శంకర్ ఆద్వర్యంలో గ్రామ సర్పంచ్,

ఉప సర్పంచ్,ప్రజా ప్రతినిధులు,నాయకులతో కలిసి గ్రామంలోని పూలే చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావుపూలే,సావిత్రి బాయి పూలే విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలేసమాజంలో సమానత్వం,విద్యా విస్తరణ,మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ మ్యాతరి గోపాల్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పుల్లరి రవి కుమార్,గ్రామ



పెద్దలు ఖాజా మైనోద్దీన్,ఆంజనేయులు గౌడ్,యం సత్యా రెడ్డి,అబ్దుల్ జబ్బార్,యం నారాయణ రెడ్డి,తాయప్ప గౌడ్,పి ఆనంద్,బి రవి కుమార్,నౌసు వెంకటయ్య,టెన్ట్ హౌస్ ఖాజా మైనోద్దీన్,నర్వ శేఖర్ యాదవ్,వార్డు సభ్యులు నౌసు నర్సింహులు,మ్యాతరి చెన్నప్ప,రామాంజనేయులు గౌడ్,యువకులు గడ్డమీది భీమేష్,కే రాములు గౌడ్,గొల్ల కురుమూర్తి,గిరపుగారి నరసింహా,పి భీమెష్,పురుషోత్తం మేస్త్రి,యం ఆనంద్ మేస్త్రి,జీన్రాల చెన్నప్ప, ఇదే విధంగా నర్వలోని బీసీ కమ్యూనిటీ భవనంలో ఆయనపై యాదవ్, సుధీర్, దండు అయ్యప్ప, సర్పంచ్ హనుమంత రెడ్డి ఉపసర్పంచ్ గండు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష, స్త్రీ పురుష అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక విప్లవ యోధుడు జ్యోతిరావు పూలే .

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**

ఆధిపత్య వర్గాలు తమ దోపిడిని యదేచ్చగా కొనసాగించేందుకు చాతుర్వర్న వ్యవస్థను సృష్టించారని అట్లాంటి దుష్ట సమాజం కు వ్యతిరేకంగా కుల వివక్ష ,స్త్రీ పురుషాల అసమానతులకు వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాడిన సామాజిక విప్లయోధుడు జ్యోతిరావు పూలే అని సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీధి బలరాం అన్నారు. శనివారం రోజు సిఐటియు ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణ కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధిపత వర్గాల దురాగాతలు దోపిడీతో నలిగిపోతున్న శ్రామిక వర్గ ప్రజలలో చైతన్యం తేవడానికి 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సంస్థను స్థాపించారు అన్నారు.

సంపద సృష్టికర్తలైన శ్రామిక ప్రజలను శూద్రులు అతిశుద్రులు అంటూ అవమానపరిచారు, శ్రమను నీచంగా చూశారు, శ్రమ చేసే వారిని నీచంగా చూశారన్నారు .సంపద సృష్టికర్తలు శ్రామికులు కాగా నేడు సాక్షాత్తు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పారిశ్రామికవేత్తలు సంపద సృష్టికర్తలంటూ అంటున్నారని విమర్శించారు .

విద్య, వైజ్ఞానాన్ని శ్రామికులకు అందించ నిరాకరించిన సమాజంపైన జ్యోతిరావు పూలే తన సతీ సమేతంగా ఉద్యమించారని కొనియాడారు .

సమాజాన్ని అసమానతలతో చీల్చి అవమానపరిచిన చాతుర్వర్ణ వ్యవస్థను సమర్థించిన బాలగంగాధర్ తిలక్ లోకమాన్యుడుగా కీర్తించిన ఆధిపత్య వర్గాలు సమాజ సమానత్వం కోసం కుటుంబ సమేతంగా సమరం నడిపిన జ్యోతిరావు పూలే ,సావిత్రిబాయి పూలే లను ఆదరణ లేకుండా కుట్ర చేశారని విమర్శించారు .విగ్రహారాధన ,కుల వ్యవస్థను, వేదాల పవిత్రతను ప్రశ్నించాలని పూలే ప్రజలకు పిలుపునిచ్చారు. స్త్రీకి విద్య నిరాకరించిన సమాజంలో తన భార్య సావిత్రిబాయికి చదువు నేర్పించి భారత దేశంలో స్త్రీలకు మొట్టమొదట పాఠశాల స్థాపించిన స్త్రీ ఉద్ధారకుడు జ్యోతిరావు పూలే అన్నారు.



మన దేశ ప్రధాని పత్రికలలో జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని వ్యాసాలు రాస్తూ మరోవైపు జ్యోతిరావు ఆశయాలను ,లక్ష్యాలకు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల్లో అంగన్వాడి, ఆశ ,మున్సిపల్, మెప్మా అర్పిల,మధ్యహన బోజన కార్మికుల యూనియన్ నేతలు జయశ్రీ ,సురేఖ ,శ్రీకాంత్, ఈరమ్మ,పత్తిరి రాజు ,మహేందర్ నాగమణి,కిష్టమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

# సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుకు ఇచ్చిన ఎన్.ఐ.ఎ. నోటీసును ఉపసంహరించుకోవాలి

## బి. రాము సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి డిమాండ్




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**

సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావును తనకు సంబంధం లేని కేసులో విచారణకు రావాలని కోరుతూ ఎన్.ఐ.ఎ. నోటీసు ఇవ్వడాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నారాయణ పేట్ జిల్లా కమిటీ గా తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ ఎన్.ఐ.ఎ. నోటీసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామువిషయంలో విచారించడానికి ఏప్రిల్ 22, 2026న మాదాపూర్ కార్యాలయానికి హాజరుకావాలని కోరుతూ నోటీసు పంపింది.వాస్తవానికి ఈ కేసుతో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీకిగానీ, రంగారావుకుగానీ ఎలాంటి సంబంధం లేదు. అయితే ఈ కేసు నంబరును పరిశీలించగా గాదె ఇన్నయ్యకు సంబంధించిన కేసు అని స్పష్టమైంది. గాదె ఇన్నయ్యను అరెస్టు చేస్తున్న విషయంలో పోలీసులు, రాజ్యం, చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలనీ, ఎవరికైనా ముందస్తు నోటీసులూ, ముందస్తు సమాచారం ఇవ్వాలనీ, ఎలాంటి సమాచారం లేకుండా ఇష్టానుసారంగా పోలీసులు అరెస్టు చేయడం సరియైనది కాదనీ, చట్టబద్ధంగా వ్యవహరించాలనీ, ఆ సందర్భంగా పోటు రంగారావు పత్రికా ముఖంగా కోరారు. సంఘటనను ఖండించారు. అంతకుమించి ఆ విషయంతో పోటు రంగారావుకు ఏలాంటి సంబంధం లేదు. కాని ఈ విషయంలో పోటు రంగారావుని విచారించడం అవసరం లేదని భావిస్తున్నాము. రంగారావు 50 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాల్లో ఉన్నారు. ప్రజా కార్మిక వర్గ పోరాటాల్లో అనునిత్యం ఉన్నారు. నారాయణపేట జిల్లా ఉద్యమంలో, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం జీవో నెంబర్ 69 అమలు చేయాలని జరిగిన పాదయాత్రలో పాల్గొన్నారు. నిజామాబాద్ పసుపు రైతుల పోరాటంలో ఉన్నారు. ఖమ్మం మిర్చి రైతుల పోరాటంలో ఉన్నారు. పంజాబ్ ఢిల్లీ హర్యానా రైతుల పోరాటంలో ఉన్నారు. అను నిత్యం ప్రజా ఉద్యమాలలో మమేకమై ఉంటున్నారు. అలాంటి రంగారావు ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుక. ప్రశ్నించే గొంతుక , స్వేచ్ఛను కేంద్ర ప్రభుత్వం హరిస్తున్నది.

కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ ప్రభుత్వం అణచివేతనూ, నిర్బంధాన్ని అమలు చేస్తున్నది. రైతాంగ వ్యతిరేక చట్టాలను రుద్దాలని ప్రయత్నించింది. 29 చట్టాలను 4 కోట్లుగా మలిచి కార్మికులకు వ్యతిరేకంగా, యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నది. నిరుద్యోగాన్ని పెంచుతున్నది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ప్రజలపై, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నది. ఆపరేషన్ కగార్ పేరుతో వందలాది మందిని ఆదివాసులనూ, మావోయిస్టులను హత్య చేస్తున్నది.మార్చి 31 తర్వాత అర్బన్ నక్సలైట్ల ఏరివేత ఉంటుందని మోడీ, అమిత్ షాలు చట్ట విరుద్ధంగా బాహాటంగానే ప్రకటిస్తున్నారు. అందులో భాగమే ఈ నోటీసు అని భావించాల్సి వస్తున్నది. పోటు రంగారావు విద్యార్థి దశ నుండే ఉద్యమాలు నిర్వహిస్తూ, నేడు అట్టడుగు ప్రజల విముక్తి కోసం పోరాడుతూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అలాంటి వారిపై నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తున్నాం. ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నం. లేనిచో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, ఇతర ప్రజా సంఘాలు, వాపక్ష పార్టీలను కలుపుకొని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో పోటు రంగారావు పై కేసును పూసంపరించుకునే వరకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాలేశ్వర్,కే కాశీనాథ్, యాదగిరి, చెన్నారెడ్డి, కొండ నరసింహులు, బి నరసింహ, నారాయణ, కృష్ణయ్య, వెంకట్ రాములు, వెంకటేష్, సుభాష్, ఉప సర్పంచ్ తాయప్ప, తదితరులు పాల్గొన్నారు

# నారాయణపేట జిల్లాలో ఘనంగా “ఔషధ నియంత్రణ మరియు నియంత్రణ వ్యవస్థ బలోపేత దినోత్సవం”

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ‘ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక’ కార్యక్రమంలో భాగంగా, జిల్లా డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో ఈరోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో “ఔషధ నియంత్రణ మరియు నియంత్రణ వ్యవస్థ బలోపేత దినోత్సవం” ఘనంగా నిర్వహించబడింది. ఈ అవగాహన ర్యాలీ వీర సావర్కర్ చౌరస్తా నుండి

కలెక్టర్ కార్యాలయం వరకు జరిగింది.అనంతరం కలెక్టరేట్ సదస్సులో జిల్లాలోని డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు, ఫార్మసిస్టు మరియు ఔషధ నియంత్రణ అధికారులు డిఎంహెచ్ జయ చంద్ర మౌళి,డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, ఈగల్ ఇంచార్జి గోపి లు పాల్గొన్నారు.

?ఈ కార్యక్రమంలో పాల్గొన్న డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ, సమాజ ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్ట పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ఔషధాల విక్రయాల్లో వ్యాపార దృక్పథం కంటే సామాజిక బాధ్యత ముఖ్యమని ఆయన ఉద్ఘాటించారు.

సదస్సులో చర్చించిన ప్రధాన అంశాలు:ఔషధ దుర్వినియోగం ): యువతను మత్తుకు గురిచేసే అలవాటు కలిగించే మందుల విక్రయాలపై కఠినంగా ఉండాలని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అటువంటి మందులు ఇవ్వకూడదని తీర్మానించారు. షెడ్యూల్ హెచ్ / హెచ్ వన్ నియంత్రణ: ప్రాణాంతక ఇన్ఫెక్షన్లు మరియు యాంటీబయోటిక్ రెసిస్టెన్స్ పెరగకుండా ఉండాలంటే షెడ్యూల్ మందుల విక్రయాల్లో ఖచ్చితమైన రికార్డులు నిర్వహించాలని అధికారులు సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం – క్యూ ఆర్ కోడ్: నకిలీ మందుల బెడదను అరికట్టేందుకు ప్రతి మందు ప్యాకెట్‌పై ఉన్న ూ= కోడ్‌ను వెరిఫై చేయాలని, తద్వారా రోగులకు నాణ్యమైన మందులు అందుతాయని వివరించారు.?ఔషధ దుష్ప్రభావాల నివేదిక (ఏ డి ఆర్): మందుల వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అసాధారణ మార్పులను వెంటనే డ్రగ్ కంట్రోల్ విభాగానికి నివేదించాలని కోరారు.

లైసెన్స్ మరియు నిబంధనలు: ప్రతి మెడికల్ షాపులో ఫార్మసిస్ట్ ఉండాలని మరియు లైసెన్స్ నిబంధనలను అతిక్రమించకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఔషధ నియంత్రణ అధికారులు డిఎంహెచ్ చంద్ర మౌళి మాట్లాడుతూ, నారాయణపేట జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దేందుకు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సభ్యులు దయానంద, గూడూరు సత్యం, ప్రభాకర్ గౌడ్,రఘు మరియు ఫార్మసీ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకించండి

## సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం ) ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న ఇందిరా పార్క్ లో జరుగు మహా ధర్నాను జయప్రదం చేయండి




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**

అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయు కె ఎస్ ) నారాయణపేట జిల్లా కమిటీ సమావేశం ఈరోజు జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి హాజరై మాట్లాడుతూ దేశ వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం విదేశీ, స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని ప్రయత్నం చేస్తుందని అన్నారు దీనికి వ్యతిరేకంగా సంయుక్తా కిషన్ మోర్చా (ఎస్కేయం ) ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాకు రాష్ట్రంలోని రైతాంగం అధిక మొత్తంలో పాల్గొని జయప్రదం చేయాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దేశ రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశ రైతాంగం సుదీర్ఘ పోరాటంతో ప్రభుత్వం వెనక్కి తగ్గిన మళ్లీ కొత్త రూపంలో నూతన వ్యవసాయ మార్కెట్ విధానం, నూతన విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లు, అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందం లాంటి విధానాల వల్ల దేశ రైతాంగాన్ని మరింత కష్టాల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. రైతాంగానికి వ్యవసాయం ఒక గుదిబండలా మారిందన్నారు. వాణిజ్య ఒప్పందం వలన ఇబ్బడి ముబ్బడిగా విదేశీ ఆహార ధాన్యాలు, నూనె గింజలు ,పప్పు గింజలు అతి చౌకగా దిగుమతి అవడం మూలంగా దేశ రైతాంగం అధిక పెట్టుబడులు పెట్టి గిట్టుబాటు ధరలు లేక తీవ్రమైన నష్టానికి గురవుతున్నారన్నారు. దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలపై ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశంలో జరుగుతున్న రైతాంగ ఉద్యమాలలో రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్ ) జిల్లా ఉపాధ్యక్షులు జి కృష్ణయ్య, సహాయ కార్యదర్శులు కొండ నర్సింలు, బి నారాయణ, ఏ బాలకృష్ణ , సభ్యులు చంద్రములు, తాయప్ప సుభాష్ తదితరులు పాల్గొన్నారు

# లాడ్జి పై పోలీసుల దాడులు

## వ్యభిచారం నిర్వహణపై కేసు నమోదు

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లా కేంద్రంలోని మూన్ లైట్ డార్మెటరీ లాడ్జ్ లో అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు పక్కా సమాచారంతో నారాయణపేట పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి వ్యభిచారం నిర్వహిస్తున్న నలుగురు మహిళలను పోలీసులు పట్టుకున్నారు. అలాగే లాడ్జ్ యజమాని బుగ్గేశ్వర్ (తండ్రి: తాయప్ప) పై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.పట్టుబడిన మహిళలకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి, వారికి అవసరమైన సహాయం అందించే చర్యలు చేపట్టారు. అనంతరం వారిని స్టేట్ హోమ్‌కు పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... పట్టణంలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ దాడుల్లో పాల్గొన్న వారు కానిస్టేబుల్ సంతోష్, మహిళ కానిస్టేబుల్స్ శిరీష, అర్చన పాల్గొన్నారు.



# కులాల అభ్యున్నతికి.. పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే

-- జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్

-- ఘనంగా జ్యోతి రావు పూలే 199వ జయంతి వేడుకలు



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దేశంలోని నిమ్న జాతుల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు, జ్యోతిరావు పూలే అని నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ పేర్కొన్నారు. శనివారం జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు పోకల మనోహర్, కాశన యాదవ్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై,ప్రసంగించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేందర్ మాట్లాడుతూ అధిపతి వర్గాల దురాగాతలను నిరోధించడానికి శ్రామిక వర్గా ప్రజల్లో, చైతన్యం నింపడానికి పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమస్తను స్థాపించారని ఈ సందర్భంగా లాయర్ రాజేందర్ గుర్తు చేశారు. సమాజంలో వివక్షతకు గురవుతున్న నిమ్న జాతుల పక్షాన పోరాడి, కుల వివక్ష దోపిడి నుంచి విముక్తి చేయడంలో కీలక పాత్ర పోషించారని ఆయన స్పష్టం చేశారు. దళిత వర్గాల స్త్రీలకు విద్య బోధనే ప్రధాన అంశంగా భావించి ఎన్నో విద్యాలయం ఏర్పాటు చేసి, తన భార్య సావిత్రిబాయికి చదువు నేర్పించి, ఉపాధ్యాయ రాలుగా తీర్చిదిద్ది.. ఆమె చేత దళిత స్త్రీలకు విద్య నేర్పించడంలో ఆయన కృషి దాగి ఉందని వ్యాఖ్యానించారు. అదేవిధంగా సీనియర్ నాయకులు బీసీ నాయకులు ప్రసంగిస్తూ, జ్యోతిరావు పూలే ఆశయాలను సమాజంలో ప్రతి ఒక్కరు కొనసాగించాలని జయంతి సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఎస్ రాజు, కాశన్న యాదవ్, మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, కౌన్సిలర్ గౌరీ శంకర్, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అరైవ్ అలైవ్"తో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన

**– ఏప్రిల్ 13 నుంచి 18 వరకు జిల్లాలో విస్తృత కార్యక్రమాలు**



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో): ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నియమాల పట్ల ప్రజల్లో బాధ్యతాభావాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు మరియు సాధారణ ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించనున్నారు. ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు వంటి అంశాలపై ప్రత్యేకంగా చైతన్యం కల్పించనున్నారు. అలాగే డిఫెన్సివ్ డ్రైవింగ్, అధిక వేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్కూల్స్, కాలేజీలు, ప్రధాన కూడళ్లలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలరని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ "అరైవ్ అలైవ్" లక్ష్యాన్ని సాధించడంలో సహకరించాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

# ధన్వాడలో ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి వేడుకలు

**ధన్వాడ ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి)**

మహనీయ సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి సందర్భంగా ధన్వాడ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో జ్యోతిరావ్ పూలే విద్యాభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన పూలే సేవలను ఈ సందర్భంగా ప్రముఖులు కొనియాడారు

సంఘం అధ్యక్షులు నీరటి రాఘవేందర్ నాయుడు ప్రధాన కార్యదర్శి జడల బాలురాజు ఉపాధ్యక్షులు ఇర్ఫాన్ కురువ నవీన్ కొండన్నల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించి ప్రోత్సహించారు

వక్తలు మాట్లాడుతూ పూలే అణగారిన వర్గాలకు విద్యను అందించడంలో చేసిన సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు సమాజంలో సమానత్వం విద్యా హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ప్రేరణనిస్తుందని అన్నారు

ఈ కార్యక్రమంలో వీజూా గాయత్రి ౹ౚ× వెంకటేష్ గౌడ్ గ్రామ సర్పంచ్ పి జ్యోతి ఉప సర్పంచ్ నర్సిములు దీశా జిల్లా అధ్యక్షులు బోధిగెలి శ్రీనివాస్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల శివకుమార్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ ప్రదీప్ కుమార్ వార్డు సభ్యులు మణెమ్మ భారతమ్మ చంద్రకళ అరుణ్ మాజీ వైస్ ఎంపీపీ పి రాంచంద్రయ్య సుంకు ఉమేష్ మరాఠి నారాయణ నరేందర్ గౌడ్ శివ రెడ్డి వడ్ల శాంతి మకాం సురేందర్ సుదర్శన్ రాజేష్ గౌడ్ ఎలిగేడ్ల వెంకటేష్ రవికుమార్ యాదవ్ కదం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## మహమ్మదాబాద్‌లో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



మహమ్మదాబాద్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): మహమ్మదాబాద్ మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో స్త్రీ ముక్తి ఉద్యమ కారుడు, సామాజిక సంస్కర్త అయినపూలేకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామ్ లాల్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు, కే.ఎం. నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి రంగయ్య పాల్గొన్నారు. శాంతి రంగయ్య మాట్లాడుతూ బహుజన సమాజ అభ్యున్నతికి మహాత్మా జ్యోతిబా పూలే చేసిన కృషి, అణగారిన వర్గాల కోసం చేసిన త్యాగాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకుడు అనంతయ్య, గ్రామ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు అక్బర్, వేణు గౌడ్, గోపాల్, రహీమ్, శివకుమార్ గౌడ్, దస్తయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూలే 199వ జయంతి వేడుకలు.



**చిన్నంబావి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు జ్యోతిబా పూలే జయంతి వేడుకలు సమాజ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు .గంగేశ్వర్ గౌడ్,మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్,మాజీ ఉప సర్పంచ్ ఆనంద్ యాదవ్ మాట్లాడుతూ.. దేశంలో అణగారిన వర్గాలకు విద్య అందని కాలంలో, అందరికీ చదువు కావాలనే ఆకాంక్షతో పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్, నిరంజన్ రెడ్డి, గంగేశ్వర్ గౌడ్, తగరం ఆటో కుర్మయ్య, మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, బాలా గౌడ్, తగరం ఉగ్ర నరసింహ, స్వేరో మండల అధ్యక్షుడు కేతపాగ మధు, వై స్వామి, చిన్నంబావి మండల గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ బిచ్చన్న, జింకల రమేష్, తగరం మద్దిలేటి, నాగరాజు, కృష్ణ, వంశి, వేణు, మరియు తిరుపతయ్య పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది.తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి 9 మంది అరెస్ట్

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా, కోస్గి బస్ స్టాండ్ సమీపంలోని ఎన్. రాకేష్ నివాసంలో (3వ అంతస్తు) టాస్క్ ఫోర్స్ మరియు కోస్గి పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న (9) మందిని పోలీసులు పట్టుకున్నారు.పట్టుబడిన (9) మంది నిందితులపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని కోస్గి ఎస్సై బాలరాజు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలకు హెచ్చరిస్తూ, పేకాట వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

